చెరువులో గుర్రపు డెక్క తొలగించాలి

నిరసన తెలుపుతున్న స్థానికులు

రామంతాపూర్, మార్చి 1: నాచారం పటేల్‌కుంట చెరువుకు ఆనుకొని ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీలో చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్తాచెదారాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు అధికారులను కోరారు. శనివారం స్థానికులు నిరసన తెలిపారు. గుర్రపు డెక్కను తొలగించి, చెరువును శుభ్రపర్చి నాలాను శుభ్రపరచాలన్నారు. కోటి 80 లక్షల రూపాయలతో నిర్మించిన సీవరేజీ డైవర్షన్ పైప్‌లైన్ పనులు పూర్తయినా ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో ఈ సమస్య తలెత్తిందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు టేకులపల్లి రామచందర్, మల్లికార్జున్ గౌడ్, యాదగిరి, యూసుఫ్, అంజన్న, శ్రీనివాస్, రాములు, హరిబాబు, కృష్ణ సయ్యద్, మైపాల్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో బన్నాల పర్యటన

రామంతాపూర్, మార్చి 1: చిల్కానగర్ డివిజన్‌లోని బీరప్పగడ్డ, బొమ్మలబస్తీలోని తదితర ప్రాంతాల్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పర్యటించారు. బస్తీ వాసులు బస్తీలో సీవరేజీ లైన్, సీసీ రోడ్డు వేయాలని కోరారు. బస్తీలో అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జగన్, సురేశ్, జంగయ్య, కృష్ణ, రవి, సత్యమ్మ, నరసమ్మ, కళమ్మ, ఎల్లమ్మ, ఇజ్జమ్మ, చంద్రకళ, పల్లవి, బస్తీవాసులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై సదస్సు

కాప్రా, మార్చి 1 :ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్‌లోని లయన్స్ క్లబ్ హాల్లో సీపీఐ శత జయంతి వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా 'సాంకేతికత, అభివృద్ధి, నిరుద్యోగ సమస్య' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలివుల్లా ఖాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సదస్సులో ప్రధాన వ్యక్తగా శాస్త్రవేత్త , సామాజిక కార్యకర్త ఎం.కృష్ణప్రసాద్ హాజరై ప్రసంగించారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, ధర్మేంద్ర, శ్రీకాంత్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మేడ్చల్‌లో నేడు జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 1 : నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక అన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం మేడ్చల్ ఐటీఐ కళాశాలలో ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హత, 18 నుంచి 30 ఏండ్ల మధ్య వయస్సు ఉన్నవాళ్లు మేళాలో పాల్గొనవచ్చునన్నారు. పూర్తి వివరాలకు 7386809422, 9866465024 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

సోమానందరావు సేవలు మరువలేనివి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫర్ ఉమెన్ కేంద్రంలో మహిళల కుట్టు శిక్షణను పరిశీలిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, మార్చి1:ఆడబాల సోమానందరావు సేవలు మరువలేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆడబాల సోమానందరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత 'స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫర్ వుమెన్' ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సోమానందరావు కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి చేసిన సేవలు మరువలేవన్నారు. సోమానందరావు బాటలో వారి కుటుంబసభ్యులు కాలనీ మహిళల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని మహిపాల్‌రెడ్డి, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బేతాళ బాలరాజు, కాసం మహిపాల్ రెడ్డి,ఆడబాల సోమానందరావు కుటుంబ సభ్యులు రత్నకుమారి ప్రతినిధులు దత్తు, కృష్ణారెడ్డి, సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బెల్టులు పంపిణీ

కాప్రా, మార్చి 1: బాల్యం నుంచే కరాటే నేర్చుకోవడం నేటి పరిస్థితుల్లో ఎంతో అవసరం అని విద్యార్థులు కరాటే నేర్చుకోవడంపై దృష్టి సారించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సూచించారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్, బెల్టుల ప్రదానోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జె.ప్రభుదాస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిభగల క్రీడాకారులకు కరాటే బెల్టులను అందజేశారు. భవాని షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్, గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్‌ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జీ.శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు, హర్షవర్థన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,కత్తుల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత చికెన్ అండ్ ఎగ్‌మేళా

మల్లాపూర్, మార్చి1:మల్లాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జే.ప్రభుదాస్ హాజరై మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అపోహలను నమ్మొద్దని, బాగా ఉడకపెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్, అలాడి కృష్ణ, చికెన్ సెంటర్ యాజమాన్యాలు , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లతో మేధాశక్తి బహిర్గతం

కాప్రా, మార్చి1 : సైన్స్ ఫెయిర్ల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తి బహిర్గతం అవుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ అనుపురం కాలనీ వద్ద గౌతమ్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను పరిశీలించి, వారిని ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి సంఘాలు తోడ్పడాలి

రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ సురేంద్రమోహన్

సొసైటీ డైరెక్టర్లతో మాట్లాడుతున్న రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ సురేంద్ర మోహన్

శామీర్‌పేట, మార్చి 1 : రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సహకార సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ, సహకార సంఘాల కమిషనర్ కే.సురేంద్ర మోహన్ ఐఏఎస్ అన్నారు. శామీర్‌పేటలోని వ్యవసాయదారుల సేవా సహకార సంఘాన్ని శనివారం సందర్శించారు. సంఘంలో జరుగుతున్న లావాదేవీలు, వ్యాపారాన్ని పరిశీలించగా.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమాలను తెలుసుకున్నారు. సంఘం అభివృద్ధి, రైతులకు అందుతున్న ఎరువులు, విత్తనాలు, సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాడారం గ్రామంలోని వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరుతున్న ఫార్మ్ రైజ్‌వన్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సొసైటీ ద్వారా బయటి మార్కెట్ ధర కన్నా 10% అదనంగా ఎక్కువ డబ్బులు అందుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధాన్యంతో పాటు పండ్లు, కూరగాయలు కొనుగోలు చేసి రైతులకు లాభాలను అందించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, అధికారులు, సంఘ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మహిళల పొదుపుతోనే కుటుంబ శ్రేయస్సు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

కీసర, మార్చి 1: మహిళలు పొదుపుతోనే కుటుంబ శ్రేయస్సుతోపాటు దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. కీసర మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే మహిళా గురుకుల పాఠశాలల్లో అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ఎస్‌టీ) సంస్థ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే గురుకుల బీసీ మహిళా డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనజాత, తెలంగాణ గ్రామీన బ్యాంక్ మేనేజర్ జి.వెంకటస్వామి, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కో-ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, లెక్చరర్స్ గంగావతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వ్యవసాయదారులపై కేంద్రం ప్రత్యేక దృష్టి

శామీర్‌పేట్:వ్యవసాయదారులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. మూడుచింతలపల్లి గ్రామంలోని రైతు వేదికలో శనివారం కేంద్ర బడ్జెట్ 2025-26 అమలు, వ్యవసాయ వృద్ధి, ఉత్పాదకతపై సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీలో జోరుగా అక్రమ నిర్మాణాలు

యంనంపేట్‌లో ఐదవ ఫ్లోర్ నిర్మాణం

పోచారం, మార్చి 1:పోచారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ నుంచి అనుమతి పొందిన దానికంటే ఎక్కువ ఫ్లోర్లను నిర్మించి మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారు.ఈపరిస్థితి మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫోసెస్ పక్కన, ఇస్మాయిల్‌ఖాన్ గూడ, యంనంపేట్,నారపల్లి, చౌదరిగూడ, పోచారం తదితర ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయి. మున్సిపాలిటీ నుంచి జీప్లస్2 ఫ్లోర్‌కు అనుమతి తీసుకొని యజమానులు 4,5 ఫ్లోర్ల నిర్మాణం చేపడుతున్నారు.

రోడ్డుపై ఫుట్‌పాత్‌ను ఆనుకొని నిర్మాణాలు

వరంగల్ ప్రధాన రహదారి పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ను ఆనుకొని రెండు వైపులా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీంతో ఫుట్‌పాత్ నుంచి వెళ్లే పాదాచారులకు సమస్యలు ఎదురవుతున్నాయి. వరంగల్ రోడ్డు పై ఉన్న నారపల్లి,జోడిమెట్ల,తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి.

అక్రమ నిర్మాణాలపై చర్యలు

పోచారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుంటామని కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. ఇప్పటికే పలు అక్రమ నిర్మాణాలు గుర్తించామని, 50శాతం నిర్మాణాలు తీసుకున్న అనుమతుల కంటే ఎక్కువ ఫ్లోర్లు నిర్మిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. మున్సిపాలిటీలోని అక్రమ నిర్మాణాలను విషయాన్ని హైడ్రా దుష్టికి తీసుక పోవాలా,లేక నోటీసులు ఇచ్చి అరికట్టాలా అని ఆలోచిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. **- కమిషనర్ వీరారెడ్డి**

డ్రోన్‌లతో బహుళ ప్రయోజనాలు

వంశీ, యూట్యూబర్ రంజిత్

డ్రోన్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

మేడ్చల్, మార్చి 1:డ్రోన్‌లతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం చూపుతున్నాయని డ్రోన్ తయారీ నిపుణుడు వంశీ, యూట్యూబర్ రంజిత్ అన్నారు. గుండ్లపోచంపల్లి మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న టెక్ ఎక్స్ డ్రోన్ వర్క్‌షాప్ శనివారం ముగిసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామస్వామి రెడ్డి, హెచ్‌వోడీ చంద్ర మౌళి, కో ఆర్డినేటర్ రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్

ఉప్పల్, మార్చి 1:అభివృద్ధి పనులను సత్వరం పూర్తిచేయాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దనాలపై రూ.94 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా వంతెన బెడ్ నిర్మాణ పనులను శనివారం అధికారులతో కలిసి కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షించారు. వంతెన విశాలంగా 10 మీటర్ల పొడవు 10 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు. మరో మూడు వారాల్లో వంతెన నిర్మాణము పూర్తి అవుతుందన్నారు. నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చేయాలన్నారు. కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విట్టల్ యాదవ్, నర్సింగరావు, హరి ప్రసాద్, సుగుణాకర్ రావు, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాదరావు జయంతి

ఉప్పల్, మార్చి 1:శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని వేడుకలు నాచారంలో ఘనంగా నిర్వహించారు. నాచారం లయన్స్ క్లబ్ ఎలైట్, ఎస్ఎస్ఎస్ యువసేన, మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో సాధన మానసిక దివ్యాంగుల కేంద్రంలో దివ్యాంగుల మధ్య శ్రీపాదరావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దివ్యాంగులకు ఆహారం, పండ్లను అందించారు. కార్యక్రమంలో నాచారం సీనియర్ నాయకులు గుంటుక కృష్ణారెడ్డి, మామిడాల రాజారెడ్డి. కార్యకర్తలు జావీద్, నరేశ్, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, విజయ్ సింగ్, సాయి చంద్, ఆరెల్ల శ్రీధర్, అక్షంత్ పడాల, సెబాస్టియన్, ఆంధ్రూ, ఆకుల రాకేశ్,జోషిద్ పాల్గొన్నారు.

నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

నేరేడ్‌మెట్, మార్చి 1: గౌతంనగర్ డివిజన్ పరిధిలో నిరంతరం విద్యుత్ సరఫరాను అందించాలని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్‌లోని విద్యుత్ కార్యాలయంలో శనివారం ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ కిరణ్‌లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ఎత్తు తక్కువగా ఉండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తు పెంచి చుట్టు కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఇందిరా నెహ్రూనగర్‌లో సర్వీస్‌వైర్లను మరమ్మతులు చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, నర్సింగ్‌రావు, అనిల్, నందు పాల్గొన్నారు.

జన్ ఔషధి దివస్

నేరేడ్‌మెట్, మార్చి 1: దేశంలో జనరిక్ ఔషధాల వాడకం గురించి ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ చెప్పారు. శనివారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో జనరిక్ ఔషధ కేంద్రాల నిర్వాహకులు, బీజేపీ సీనియర్ నాయకులు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో జన్ ఔషధి దివాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మీనా, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, నాయకులు ఆర్కే శ్రీనివాస్, హెలెన్ కెల్లర్ చైర్మన్ ఉమ్మర్‌ఖాన్, వీకే. మహేశ్, ధనలక్ష్మి, సత్యనారాయణ బాబు, పరమేశ్, ప్రసన్న, ఆదిత్య, సుదర్శిని, తిరుమల, ఆదేశ్ మిశ్ర, డీకేసింగ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక నడక, అవగాహన

మల్లాపూర్, మార్చి 1:మల్లాపూర్‌లో శ్రీసాయి మోడల్ హైస్కూల్ విద్యార్థులు శనివారం మాదకద్రవ్యాల వ్యతిరేక నడక, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల ఏర్పడుతున్న దుష్పరిణామాలను పేర్కొంటూ విద్యార్థులు ప్లే కార్డులు, బ్యానర్లు చేతబట్టి వీధుల్లో నడక ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. స్కూల్ డైరెక్టర్ సందీప్ ప్రిన్సిపాల్ హేమలత మార్గదర్శకత్వంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ప్రజెంటేషన్‌లో విజేతకు అభినందనలు

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో విజేతలను అభినందించారు. శనివారం ఉప్పల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిగ్రీ విద్యార్థి, ఎన్ఎస్ఎస్ వలంటీర్ గజ్జల స్నేహను ప్రిన్సిపాల్ డా.కె.విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, సైన్స్ దినోత్సవ వేడుకల సమన్వయకర్త డా.వి.శ్రీనివాసరావు, సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయకర్త జె.విశ్వనాథ్‌కుమార్, డా.ఆర్.చంద్రసాగర్, సిబ్బంది అభినందించి ట్రోఫీ అందించారు.**- రామంతాపూర్,మార్చి 1**

చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి, మార్చి 1: చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి పాదయాత్రలు చేపట్టి సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆమె వాటర్ వర్క్స్ ఏఈ సందీప్‌తో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విధిదీపాల నిర్వహణ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే చక్కటి భవిష్యత్తు

విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణిస్తే చక్కటి ఉజ్వల భవిష్యత్ పాటు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని కీసరగుట్ట ఆలయ చైర్మన్ నారాయణశర్మ అన్నారు. కీసరగుట్ట మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యార్థులకు, యువకులకు గ్రామీణ క్రీడలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన క్రీడల ముగింపు వేడుకలను నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతు ప్రదానం చేశారు. కీసరగుట్ట ఈవో కట్టా సుధాకర్‌రెడ్డి, కీసరగుట్ట ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు. **- కీసర, మార్చి 1**

ఎంఆర్ఐఈటీలో ఐడియా థాన్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శనివారం ఐడియా థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలనే లక్ష్యంతో ఐడియా థాన్ నిర్వహించామన్నారు. అనంతరం ఐడియా థాన్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. **- మేడ్చల్, మార్చి 1**

యాప్రాల్‌లో యువతి అదృశ్యం

మనీషా(ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 1: పని కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన జవహన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి యాప్రాల్‌లో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం.. యాప్రాల్ ప్రాంతంలోని చిన్నకిందిగూడలో మెట్టు మనీషా(19) కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నది. ఫిబ్రవరి 28న పని కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనీషా తిరిగిరాలేదు. ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. దీంతో ఆమె కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేరేడ్‌మెట్‌లో యువకుడు...

శశిభూషన్(ఫైల్)

నేరేడ్‌మెట్, మార్చి 1:యువకుడు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన ప్రకారం.. వినోభానగర్ కాలనీలో నివాసం ఉంటున్న బిళ్ల శశిభూషన్(46) కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నాడు. గత ఆరు నెలల నుంచి మానసిక పరిస్థితి బాగోలేదు. గత నెల 21వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అతడి ఆచూకీ కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని విచారిస్తామని చెప్పారు.

మహిళలు ఆవిష్కరణకర్తలుగా మారాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 1:మహిళలు ఆవిష్కరణకర్తలుగా ఎదగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్యూచర్ శాస్త్ర 2కే 25 పేరుతో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు.శాస్త్రసాంకేతిక రంగంలో కూడా పురుషులతో సమానంగా దూసుకెళ్తున్నారన్నారు. ఇదే బాటలో నూతన ఆవిష్కరణ దిశగా మహిళలు అడుగులు వేయాలన్నారు. డిగ్రీ దశలోనే విద్యార్థినులు సృజనాత్మక ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. సాంకేతిక ప్రదర్శనల్లో పాల్గొనడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని సుసంపన్నం చేసుకోవచ్చన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవీవలత, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ ఆలయంలో చోరీ

మేడ్చల్, మార్చి1:మేడ్చల్ పట్టణంలోని తుమ్మ చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగలు శుక్రవారం అర్ధరాత్రి ఆలయం తలుపులకు ఉన్న తాళాలు పగులగొట్టి, గర్భగుడిలోకి చొరబడ్డారు. తులం విలువైన అమ్మవారి బంగారం పుస్తెల తాడు, ముక్కు పుడక, వెండి మట్టెలు, ఆలయ వార్షికోత్సవానికి విరాళంగా వచ్చిన రూ.10వేల నగదు, ఆహుజా ఆంప్లిఫయిర్ ఎత్తుకెళ్లారు. ఇప్పటి వరకు ఆలయంలో మూడుసార్లు చోరీ జరిగినట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

చర్లపల్లిలోని రసాయన పరిశ్రమలను తరలించాలి

చర్లపల్లి, మార్చి1:చర్లపల్లి పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలను తొలగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ కోరారు. పారిశ్రామికవాడ ఫేజ్1లో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన సర్వోదయ సాల్వెంట్ రసాయన పరిశ్రమ, డీవీపీఎస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలను ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. రసాయన పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే అగ్నిప్రమాదం జరిగిందని, డీవీపీఎస్ ప్రైవేట్ పరిశ్రమ అగ్నికి ఆహుతై సుమారు రూ.5కోట్ల నష్టం జరిగిందన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సురేందర్‌నాయక్, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, కొమ్ము నర్సింగ్‌రావు, వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా నాయకుడు మర్రి మోహన్‌రెడ్డి, నాయకులు నాధం, ఆనంద్‌గౌడ్, విద్యాసాగర్‌లతో పాటు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

బార్‌లో వృద్ధుడు మృతి

మల్కాజిగిరి, మార్చి1: స్థానిక ఓ బార్‌లో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఆనంద్‌బాగ్‌లో నివసిస్తున్న పరశురాం(60) భిక్షాటన చేస్తున్నాడు. గత నెల 25న ఉదయం ఆనంద్‌బాగ్ చాణిక్యపురి కాలనీలోని శివశక్తి బార్‌లోని బాత్‌రూంలో పరశురాం పడి ఉన్నాడు. అక్కడ ఉన్న నరేందర్ పరశురాం కుమారుడు అనిల్‌కు సమాచారం ఇచ్చాడు. అతడు వచ్చి చూసేసరికి పరశురాం మృతి చెంది ఉన్నాడు. తండ్రి మృతికి శివశక్తి బార్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని కుమారుడు అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ఘట్‌కేసర్, మార్చి1: రైళ్లు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఎన్ఎఫ్‌సీ నగర్ సమీపంలో శనివారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధి ఎన్ఎఫ్‌సీ నగర్ రైల్వే గేట్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (35) శనివారం రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి ఒంటిపై రెడ్ కలర్ టీ షర్ట్, మెరూన్ కలర్ ట్రాక్ పాయింట్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలకు సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులను సంప్రదించాలని కోరారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

ముగిసిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు

కీసర, మార్చి 1:కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి. గత నెల ఫిబ్రవరి 24వ తేదీన ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. కీసరగుట్టలోని యాగశాలలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.బ్రహ్మోత్సవాల చివరి రోజు కావడంతో గర్భాలయంలో శ్రీ మూలవిరాట్‌స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంను నిర్వహించారు. వేదపండితులు అంతా కలిసి జాతర ముగింపు వేడుకల్లో భాగంగా పూర్ణాహుతిని నిర్వహించారు. ఆలయ చైర్మన్ నారాయణశర్మ, ఆలయ ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు నల్లా మధుసుధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పోశబోయిన రాజుయాదవ్, ప్రవీన్‌కుమార్, ముత్యాలు, దుర్గాప్రసాద్‌గౌడ్, అమరేందర్, అంజిరెడ్డి, అనిత, రాపోలు శంకరయ్య, ధర్మకర్తలు, వేదపండితులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI COURT AT: MALKAJGIRI
IN
IA NO 470 OF 2022
IN
AS 385 OF 2016
Between
Emma krishna (died) and 3 others ...Petitioners / Appellants
And
Gourla Balaiah died for LRS **Gourla Paramesh S/o Gourla Balaiah** aged about 35 years occupation agriculture timmaipally village keesara mandal medchalmalkajgiri ...Respondent
To
Paramesh S/o Gourla Balaiah aged about 35 years Occupation Agriculture Timmaipally village keesara Mandal Medchal-Malkajgiri take notice that the above IA filed by the petitioners to bring on record as the LR of Gourla Balaiah stands posted on 10/3/2025 and you're here by called upon to be present in the above court on 10/3/2025 at 10:30am either personally or through your advocate on the said day failing the matter will be disposed of on merits
By the order of the court
M/s S.K.Law chambers
K. Santhanam Iyengar, B.Srinivas Kalyan, M.N.S.Varalaxmi Advocates
Eshwar saro Nilayam Plot no. 875, No.37/18/56 Behind hi jack drive in
8919640157, 8555849850
Sainikpuri, Hyderabad-53

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI COURT AT: MALKAJGIRI
IN
IA NO 471 OF 2022
IN
AS 385 OF 2016
Between
Emma krishna (died) and 3 others ...Petitioners / Appellants
And
Gourla Balaiah died for LRS **Gourla Paramesh S/o Gourla Balaiah** aged about 35 years Occupation Agriculture Timmaipally Village Keesara Mandal Medchal - Malkajgiri ...Respondent
To
Paramesh S/o Gourla Balaiah aged about 35 years Occupation: Agriculture Timmaipally village Keesara Mandal Medchal-Malkajgiri take notice that the above IA filed by the petitioners to set a side the abetment stands posted to 10/3/2025 and you're here by called upon to be present in the above court on at 10:30 am either personally or through your advocate failing the matter will be disposed of on merits
By the order of the court
M/s S.K.Law Chambers
K. Santhanam Iyengar, B.Srinivas Kalyan, M.N.S.Varalaxmi Advocates
Eshwar saro Nilayam Plot no. 875, No.37/18/56 Behind hi jack drive in
8919640157, 8555849850
Sainikpuri, Hyderabad-53

ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

రామంతాపూర్:అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

మేడ్చల్/రామంతాపూర్,మార్చి 1: మాదిగ జాతి కోసం ఏబీసీడీ వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు మరవలేనివని మేడ్చల్ జిల్లా యువసేన అధ్యక్షుడు డబిలీపురం పరశురాం మాదిగ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరులకు పులమాలవేసి నివాళులర్పించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఆర్‌పీఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి బాలనర్సింహ, ఎంఆర్‌పీఎస్ నాయకులు రమేశ్, రామకృష్ణ, సాయిలు, బాలకృష్ణ, కుమార్, దిరాజ్, తొంట సుధాకర్, శంభు ప్రభాకర్, భిక్షపతి, యాదగిరి, సుధాకర్ పాల్గొన్నారు.

రాంపల్లిలో....

రాంపల్లి ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు.అధ్యక్షులు బండెల పరమేశ్, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగరావు, మహేందర్, మీసాల మల్లేశ్, మధుబాబు, సాయితేజ,గౌతమ్,విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్:వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని నాచారం దళిత సంఘాల జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరా రు. శనివారం నాచారంలో జన సాహిత్య అకాడమీ కార్యాలయంలో దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నూతన సంఘాన్ని ఏర్పాటు చేశారు. నాయకులు కరాటే శ్రీరామ్, మహాకుల సంజన్న, మారయ్య తదితరులు పాల్గొన్నారు.